**గౌరవనీయ న్యాయమూర్తి ఇలాంగో క్రిమినల్ అప్పీలు నెంబరు.1100/2015**

**తీర్పు:**

భారత శిక్షాస్మృతి, సెక్షన్లు 448, 306 మరియు 506ల క్రింద శిక్షింపతగు నేరములపై, ఎ-1 మరియు ఎ-2/ప్రతివాదులు 1 మరియు 2, లను గౌరవ సెషన్సు న్యాయమూర్త నిర్ధోషులుగా పేర్కొనినది దేని క్రింద మరియు దేని వలన వచ్చినదో అటువంటి తేది.05-08-2014న, ఎస్.సి.నెంబరు. 79/2011లో నల్గొండ జిల్లా మిర్యాలగూడ సహాయ సెషన్సు జడ్జి, జారీ చేసియున్న నిర్ధోషులను ఉత్తర్వును సవాలు చేస్తూ క్రిమినల్ పోసీజర్ కోడ్, సెక్షన్ 372 నిబంధనను అమలు చేయుట ద్వారా అప్పీలుదారుడు/ ఫిర్యాదులచే ఈ క్రిమినల్ అప్పీలు దాఖలు చేయబడినది.

2. 15-08-2010న, 23.00 గంటలకు, వాస్తవ ఫిర్యాదీయైన పి.డబ్ల్యు-1 ఇంటిలోనికి నిందితుడు అక్రమ ప్రవేశమునకు పాల్పడినట్లు, మర్నాటికి ఇల్లు ఖాళీ చేయమని ఆమెను మరియు ఆమె భర్తను బెదిరించినట్లు, వారి కొడుకును గతంలో వారి క్రింద పనిచేసినట్లు, కొంత సొమ్ము వారికి బాకీయున్నట్లు, దాని వలన, ఎ-1 పేరు మీద తన ఇల్లు కుదువ పెట్టినట్లు, లేకుంటే వారిని నిందితుడు వాడిని చంపివేయుననునవి నిందితులు/ ప్రతివాదులు 1 మరియు 2 లపై ఆరోపణలు. అందువలన వాస్తవ ఫిర్యాది, ఫిర్యాదు చేసెను.

3. నిందితుని హాజరీపై, ఐ.పి.సి, సెక్షన్లు 448, 306 మరియు 306 క్రింద నిందితునిపై ఆరోపణలు నిర్ధిష్టము చేయబడినవి, వారికి చదివి వివరించబడినవి . వాటిపై, నిరపరాధముగా వాదించి, విచారణ కోరినారు.

4. కేసును ధృవీకరించడానికి, ప్రాసిక్యూషన్, పి.డబ్ల్యు-1 నుండి 10లను పరీక్షించెను మరియు ఎక్జిబిట్లు పి-1 నుండి పి-9 మరియు ఎం.ఒ.1.ను గుర్తింపు చేయించెను. ప్రతివాదుల తరుపున మౌఖిక సాక్ష్యము ప్రవేశ పెట్టలేదు, కాని, పి.డబ్ల్యు-3 మరియు 4ల ప్రతి పరీక్షలో ఎక్జిబిట్ డి-1 మరియు డి-2, పి.డబ్ల్యు-10 ప్రతి పరీక్షలో ఎక్జిబిట్ డి-3 నుండి డి-6లు గుర్తించబడినవి.

5. ప్రాసిక్యూషన్ ప్రవేశ పెట్టిన మౌఖిక మరియు పత్రరూపములోని సాక్ష్యములు మదింపుపై, ఐ.పి.సి. సెక్షన్లు 448, 306, మరియు 506 క్రింద శిక్షింపదగు నేరములపై, విచారణ కోర్టు నిందితులను నిరపరాధులుగా గుర్తించి మరియు పేర్కొన్న నేరములను నిర్ధోషులుగా నిర్ణయించినది. ఈ తీర్పుపై వ్యధితురాలై వాస్తవ ఫిర్యాదీ ప్రస్తుత అప్పీలును వేసెను.

6. పిటిషనర్ తరపున ప్రాజ్ఞులు న్యాయవాదిని, ప్రతివాదులు 1 మరియు 2/నిందితుడు 1 మరియు 2లు ప్రాజ్ఞ న్యాయవాది మరియు ప్రాజ్ఞ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు వాదనలు వినినాము.

7. అతని కొడుకు ఉదయకుమార్ (పి.డబ్ల్యు-3) మిల్లుకు చెందిన సొమ్మును దుర్వినియోగము చేసిన కారణముపై వారి పక్షములో తేది.12-07-2010 అమ్మక ఒప్పందం- కం- జనరల్ పవర్ *ఆఫ్ ఎటార్నీ* అమలు పర్చవలెనని అతనిని బలవంతపర్చెనని, సంఘటనకు ముందు వాస్తవ ఫిర్యాది యొక్క భర్తను, ఫిర్యాదిని పట్టుకుని 15 రోజులపాటు హింసించెనని నిందితునిపైముఖ్యమైన ఆరోపణ. ఆ తరువాత, 15-08-016న మృతుని ఇంటికిలోనికి, నిందితుడు ప్రవేశించి అతనిని బెదిరించెను మరియు పరిస్థితులను విడిచిపెట్టెను. దీనిపై వ్యధితుడైన మృతుడు, 15-08-2010న ఆత్మహత్య చేసుకోనెను మరియు 16-08-2010, మధ్యాహ్నం 12.50 గంటలకు మృతి చెందెను. పురుగులు మందుతీసుకున్న తరువాత, మరుసటి రోజున మృతుడు చనిపోయినప్పటికీ, ఎటువంటి ఆత్మహత్య చీటీ లేదు మరియు

మరణ వాంగ్మూలము కూడా లేదు. మృతుని భార్యయైన పి.డబ్ల్యు-1 యొక్క సాక్ష్యముపై మొత్తము కేసు ఆధార పడియున్నది.

8. ప్రవేశపెట్టబడిన సాక్ష్యములను పరిశీలించిన పిమ్మట, గౌరవ ట్రయల్ కోర్టు న్యాయమూర్తి మొత్తము ఆరోపణలను నిజమైనవిగా పరిగణించినప్పటికీ మృతుని ఆత్మహత్యకు ప్రేరేపించు నిందితుని యొక్క చర్యకు ఎటువంటి సాక్ష్యము లేనందువలన ఐ.పి.సి. సెక్షన్ 306 క్రింద నేరము ఆపాదించబడదని అభిప్రాయములో ఉండెను.

9. ప్రాజ్ఞులు, విచారణ కోర్టు న్యాయమూర్తి, ఈ కోర్టు యొక్క తీర్పులు మరియు సుప్రీం కోర్టు యొక్క తీర్పుల పైన కూడా ఆధారపడెను . అవి ఈ క్రింది విధముగా :

**1. వి.శంకరయ్య మరియు స్టేట్ ఆఫ్ ఎపి. [2002 (1) ఎ.ఎల్.టి. క్రిమినల్ 470]**

**2. ఖ్యాలిరామ్ మరియు స్టేట్ ఆఫ్ ఎం.పి. [2008 (2) ఎ.ఎల్.టి. (క్రిమినల్) 6 (ఎన్.ఆర్.సి)]**

**3. స్టేట్ ఆఫ్ వెస్ట్ బంగాల్ మరియు ఒరిలాల్ జైస్వాల్ [(1994)1 ఎస్.సి.సి.-73; 1994 ఎస్.సి.సి. (క్రిమినల్) 107**

**4. దర్బార్ సింగ్ మరియు స్టేట్ ఆఫ్ చత్తీస్ గఢ్ [2013 క్రిమినల్ లా జర్నల్ 1612]**

ప్రస్తుత కేసులోని వాస్తవములు, పైన చెప్పిన తీర్పులతో పూర్తిగా బలపర్చును.

10. నిర్దోషిగా చెప్పబడిన కేసులలో, విచారణ కోర్టు రెండు దృష్టి కోణములను పరిగణించి, అందలి ఒక దృష్టికోణము ఆధారముగా, అది నిందితునకు అనుకూలము ఉన్నపుడు, నిందితుని నిరపరాధిగా చెప్పును, సాధారణముగా అప్పీలుకోర్టు ప్రాసిక్యూషన్ ప్రవేశపెట్టిన సాక్ష్యము

నిందితుని నేరము వైపు బలంగా చూపిస్తే తప్ప, విచారణ కోర్టు తీర్పులో జోక్యము చేసుకొనదు. ప్రస్తుత కేసులో విచారణ కోర్టు న్యాయమూర్తి అన్ని అంశములను పరిశీలించి నిందితుని నిరపరాధిగా ప్రకటించెను .అందువలన , విచారణ కోర్టు యొక్క,నిరపరాధిగా పేర్కొన్న తీర్పులో కలుగచేసుకొనుటకు సముఖముగా లేదు. మరియు అప్పీలు విఫలమైనది , మరియు కొట్టివేయుటకు అర్హమైనది .

11. ఆ ప్రకారంగా , క్రిమినల్ అప్పీలు కొట్టివేయబడినది .ఈ క్రిమినల్ అప్పీల్ లో ఇతర పిటిషన్లు పెండింగ్ లో ఉంటే కొట్టివేయబడతాయి .

**న్యాయమూర్తి రాజా ఇలాంగో**

తేదీ: 22 జూలై, 2016కెఎల్